

యాంటీబయోటిక్స్‌ను తగ్గించాలి


రైతులతో మాట్లాడుతున్న ప్రస్తుత ఎడి ఒ.రామకృష్ణ

ప్రజాశక్తి - కె.గంగవరం

పశువుల్లో అధికంగా యాంటీబయోటిక్స్ వినియోగాన్ని తగ్గించాలని, వాటి వల్ల పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి పోతుందని పశు సంవర్ధక శాఖ ఎడి ఒ.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కె.గంగవరంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో ఆయన పశువుల రైతు లతో మాట్లాడుతూ యాంటీబ యాటిక్స్ అధికంగా పశువులకు ఉపయోగించడం వల్ల వచ్చే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ పశు వైద్యాధికారి ఎం.కృష్ణార్జున, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా ఎప్పుడు?

- ఎనిమిది నెలలుగా అందని బీమా
- పేరు మార్పుతో సరిపెట్టిన వైనం
- జూన్ నెలాఖరుతో ముగిసిన గడువు



ప్రజాశక్తి - రాజోలు

అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ప్రమాద లేక సాధారణ మతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం(బీమా) అమలు కాకపోవడంతో ఆయా కుటుంబాల వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈ పథకం వైఎస్ఆర్ బీమా పేరుతో అమలు కాగా ప్రస్తుత ప్రభుత్వం దానిని చంద్రన్న బీమాగా మార్పు చేసింది. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ధీమానిచ్చే చంద్రన్న బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టింది.కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడరాదనే ఉద్దేశంతో గత వైఎసిపి ప్రభుత్వం రైస్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా అమలు చేసింది.రూపాయి ఖర్చు లేకుండా బీమా పరిహారం అందించి పేద కుటుంబాలకు భరోసా ఇచ్చింది.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే వైఎస్సార్ బీమా పథకాన్ని చంద్రన్న బీమాగా పేరు మార్చడం తప్ప కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణిస్తే భరోసానివ్వడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఐదు నెలలు పైబడినా, ఒక్క కుటుంబానికి కూడా బీమా పరిహారం అందలేదు. ఈ పథకం గతంలో అమలు జరిగేందుకు అప్పటి ప్రభుత్వం వెలుగు కార్యాలయాల ద్వారా బీమా మిత్రలను ఏర్పాటుచేసి తక్షణ సాయం కోసం సమాచారం అందగానే బీమా మిత్రలు వెంటనే సంబంధిత కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న నగదును అందిస్తారు. అలాగే నెలలోపు మిగిలిన నగదు నామినీ బ్యాంకు ఖాతాలో జమ అయ్యేది. ఈక్రమంలో మతిచెందిన కుటుంబీకుల సర్టిఫికెట్స్ తీసుకుని సామాన్య ప్రజలు సచివాలయాలు మండల కార్యాలయాలు చుట్టూ కాళ్ళ అరిగేలా తిరిగి బతుకు జీవుడా అంటూ పథకాన్నే వదిలేస్తున్నారు. అలాగే చాలామంది అర్హులకు కనీస రిజిస్ట్రేషన్‌లు కూడా జరపకుండా కొంతమేరకు మాత్రమే రికార్డులో చూపడం గమనార్హం. ఈక్రమంలో పథకం ప్రజలకు అవసరం తీర్చేందుకా లేక తిప్పలు పెట్టేందుకా అర్థంకాని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

వేగంగా పేరు మార్చినా.. ధీమా కల్పించడంలో నిర్లక్ష్యం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 5.39 లక్షల మంది రేషన్ కార్డుదారులు ఉండగా సుమారు 4.5 లక్షల కుటుంబాలు చంద్రన్న బీమా కింద నమోదై ఉన్నాయి. చంద్రన్న బీమా పథకానికి పట్టిన గ్రహణం ఎప్పుడు వీడుతుందా, తమ కుటుంబాల్లో వెలుగులు ఎప్పుడు చోటు చేసుకుంటాయా అని వందలాది కుటుంబాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. మార్చి నెల 18 నుంచి ఎన్నికల కోడ్ రావడంతో అప్పటి నుంచి బీమా కింద రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్లు అప్లోడ్ చేయడం ఆగిపోయింది. జూన్ 12 నారా చంద్రబాబు నేతత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. వెంటనే వైఎస్ఆర్ బీమాను చంద్రన్న బీమాగా పేరు మార్చినప్పటికీ పథకం అమలులో వేగం లేకపోవడం గమనార్హం.. దీంతో బాధిత కుటుంబాలు బీమా ఎప్పుడు వస్తుందోనన్న ఆశతో ఎదురుచూస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుపై ఇంతవరకు విధి విధానాలు రాలేదు. ప్రమాద మరణాలకు రూ.10 లక్షలు, సహజ మరణాలకు రూ.5లక్షలు పరిహారం వర్తింపజేసేలా ఉత్తర్వులు కూడా ఇవ్వలేదు. దీనిని బట్టి చూస్తే కుటుంబాలకు ఆధారమైన వారు మరణించినప్పుడు వారికి ధీమా కల్పించడం సాధ్యం అయ్యేలా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

భీమా ఎప్పుడో? హామీ నెరవేరేదెన్నడో

ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి జూన్ నెల వరకు 87 మంది ప్రమాదవశాత్తూ మరణించినట్లు రిజిస్టర్ అయింది. ప్రమాద మరణాలకు సంబంధించి చాలావరకు డాక్యుమెంట్లు అప్లోడ్ అయ్యాయి. 233 మంది సహజంగా మరణించగా డాక్యుమెంటేషన్ జరుగుతోంది. మొత్తంగా 320 కుటుంబాలు చంద్రన్న బీమా కోసం ఎదురు చూస్తున్నాయి. 2024 జులై నుంచి చంద్రన్న బీమాగా వెబ్‌సైట్ నిలిచిపోవడంతో ఈ ఐదు నెలలలో సాధారణ, ప్రమాదవశాత్తు మతి చెందిన మతుల కుటుంబ సభ్యూలు ఆయా పంచాయతీల చూట్టు తిరుగుతూ భీమా కోసం ఎదురుచూస్తున్నారు. బీమా పొందినవారు ఏ విధంగా మరణించినా 24 గంటల్లో మట్టి ఖర్చు కోసం రూ.10వేలు చెల్లిస్తారు. కుటుంబ యజమాని మరణించినా మట్టి ఖర్చులు కూడా దక్కడం లేదు. ఎన్నికల సమయంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు తాము అధికారంలోకి రాగానే ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు రూ.10 లక్షలు, సహజ మరణాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పైబడినా హామీ అమలుపై దష్టి సారించలేదు. ప్రభుత్వ తీరును గమనిస్తే బీమాతో ధీమా కల్పించేందుకు సిఎం చంద్రబాబు సుముఖంగా లేరనే అభిప్రాయంవ్యక్తం అవుతోంది. చంద్రన్న బీమాకు పట్టిన గ్రహణం ఎప్పుడు వీడుతుందా అని బాధిత కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

వర్తింపు ఇలా...

గతంలో టిడిపి హయాంలో తెల్ల రేషన్ కార్డు ఉండి కుటుంబంలో 18 ఏళ్ల నిండి ఎంత మంది ఉన్నా బీమా వర్తించేది. 50 నుంచి 60 ఏళ్ల లోపు వారు సహజ మరణం పొందితే రూ.2 లక్షలు, 50 ఏళ్లు దాటితే రూ.30 వేలు ఇచ్చేవారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5 లక్షలు దక్కేది. 14 రోజుల్లోనే క్లెయిమ్ను పరిష్కరించేవారు. ఈ సారి బిపిఎల్ కుటుంబాల్లో 18 నుంచి 70 ఏళ్ల వారికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షలు, సాధారణ మరణమైతే రూ.2 లక్షలు ఇచ్చేందుకు ఆలోచన చేస్తోంది.

కొత్త విధివిధానాలు ఖరారు కావాలి

జూన్ నుంచి వైఎస్ఆర్ బీమా పథకం రద్దయింది. కొత్తగా విధివిధానాలు ఖరారు కావాలి.ఇంకా పూర్తి స్థాయిలో గైడెన్స్ రావాలి చంద్రన్న బీమా పథకం అమల్లోకి రానుంది. ప్రస్తుతానికి మృతుల వివరాలు సేకరిస్తున్నాం. పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- డాక్టర్ శివ శంకర ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ

'పిఎసి'లో ఎంఎల్ఎ వేగుళ్లకు చోటు


ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజాశక్తి - మండపేట

మండపేట నియోజక వర్గ ఎంఎల్ఎగా వరసగా నాలుగు సార్లు గెలుపొందిన సీనియర్ శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావుకు శుక్రవారం పిఎసిలో సభ్యునిగా చోటు లభించింది. మండపేట నియోజకవర్గం ఆవిర్భవించిన 2009 నుంచి టిడిపి నుంచి శాసన సభ్య లు గా పోటీ చేసి నాలుగు సార్లు వరుసగా 2009, 2014, 2019, 2024ల్లో ఎంఎంల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు విజయం సాధించారు. ఎంఎల్ఎ వేగుళ్ల 2000 లో టిడిపి లో తన ప్రస్థానం ఆరంభించారు. అదే ఏడాది మార్చి లో జరిగిన మునిసిపల్ ప్రత్యక్ష ఛైర్మెన్ ఎన్నికల్లో టిడిపి నుండి గెలిచారు. అనూహ్యంగా 2004 లో టిడిపి అభ్యర్థిగా అప్పటి ఆలమూరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. అనంతరం నియోజక వర్గ పునర్విభజన లో 2009లో మండపేట ఏర్పాటైంది. అప్పటి నుంచి నాలుగుసార్లు వరసగా ఎంఎల్ఎ వేగుళ్ళ ఇక్కడ గెలుపొందుతూ వస్తున్నారు. 2009 నుంచి వేగుళ్లకు అనేక కమిటీల్లో సభ్యులుగా పనిచేసిన అను భవం ఉంది. వరుసగా నాలుగు సార్లు ఎంఎల్ఎగా ఎన్నికైన వేగుళ్ల పిఎసి కమిటీలో చోటు దక్కడంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లకు చోటు లభించడంపై హర్షం

కపిలేశ్వరపురం: మండపేట నియోజకవర్గ ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు పిఎసిలో సభ్యునిగా చోటు లభిండడంపై రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొప్పిశెట్టి వాసు హర్షం వ్యక్తం చేశారు. కపిలేశ్వరపురంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిడిపి కోసం, కార్యకర్తల కోసం మూడు దశాబ్దాల నుంచి సేవలందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్లను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసినందుకు ఎపి సిఎం నారా చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మండపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని వాసు కోరారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యునిగా ఎంఎల్ఎ గిడ్డి


ఎంఎల్ఎ గిడ్డి

పి.గన్నవరం: ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యునిగా పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఎన్నికైనారు. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులను ఎన్నుకునే ప్రక్రియను శుక్రవారం శాసనసభ కమిటీ హాల్లో నిర్వహిఒచారు. పి.గన్నవరం నియోజకవర్గం సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల వివిధ ప్రభుత్వ రంగ సంస్థల సమస్యలు అధ్యయనం చేసి అసెంబ్లీ సమావేశంలో చర్చించారు. ఎంఎల్ఎ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులుగా ఎన్నికైన ఎంఎల్ఎ గిడ్డి సత్య నారాయణకు జనసేన, టిడిపి నాయకులు ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, శ్రీనివాస్, ఎపి డైరెక్టర్లు శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, విళ్ల సుబ్బారావు, మామిడి భగవాన్, నామన రాంబాబు, డొక్కానాథ్ బాబు, ఆరుమిల్లి లాల్ బాబు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, దంతు లూరి శ్రీనురాజు, గూడాల ఫణి, గణపతి వీం ారాఘవులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయొద్దు

ప్రజాశక్తి- సఖినేటిపల్లి

ప్రభుత్వ పాఠశాలల సమయం పొడిగించరాదని, అపార్ నమోదు, ఆధార్ వివరాల్లో లోపాలతో ఆధారపడి ఉన్నందున వాటిపై ఉపాధ్యా యులను ఒత్తిడి చేయొద్దని అధికారులను పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు దీప సురేష్‌బాబు కోరారు. పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం సఖి నేటిపల్లిలో శుక్రవారం పలు ఉన్నత పాఠశాలల ఉపా ధ్యాయుల నుంచి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అపార్ నమోదుకు సంబంధించి అధికారులకు ఈ సూచన చేశారు. కార్యక్ర మంలో బ్రహ్మాజీరావు, గంటా రామారావు, హేమ సుందం ారెడ్డి నాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న డిఇఒ షేక్ సలీంబాషా

పోటీ పరీక్షలతో నైపుణ్యాల వృద్ధి

ప్రజాశక్తి - అమలాపురం

పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనుట ద్వారా తమ నైపుణ్యాలను మరింత మెరుగు పరచుకోవచ్చునని అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీంబాషా అన్నారు. ఎన్‌సిఇఆర్‌టి, ఎన్‌సిఎస్ఎం విజ్ఞాన భారతిల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ప్రతిభా అన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన మందన్ రాష్ట్ర స్థాయి శిబిరానికి అమలాపురం స్థానిక జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని దూడల హాసిని ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఘన సత్యనారాయణ తెలిపారు. సుమారు 5 వేల మంది పాల్గొన్న ఈ పరీక్షలో తొమ్మిదో తరగతి విభాగం నుంచి హాసిని ఎంపిక కావడంపై డిఇఒ షేక్ సలీంబాషా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి విజయాలు సాధించడం వలన మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్యప్రకాశం, సిఎంఒ సుబ్రహ్మణ్యం ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీ ఘన సత్యనారాయణ, విద్యార్థి విజ్ఞాన మంథన్ స్టేట్ కో-ఆర్డినేటర్ పివిఎల్ఎన్.శ్రీరామ్, ఉపాధ్యాయులు బిఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల 'ర్యాండమైజేషన్' రద్దు

ప్రజాశక్తి - అమలాపురం

ధాన్యం కొనుగోలులో రైతు లకు ప్రతిబంధకంగా మారిన రైస్ మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని జెసి టి.నిషాంతి తెలిపారు. ఈ విధానం రద్దుతో రైతులు సమీపంలోని తమకు నచ్చిన మిల్లులకు ధాన్యం తరలించి విక్రయించుకునే వెసులుబాటు ఏర్పడిందని ఆమె తెలిపారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా లోని రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబం ధించిన సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకా లను ఆదేశాలను మిల్లర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మిల్లుకు వెళ్లిన ధాన్యం వాహనం ట్రక్ సీట్ జనరేట్ అయిన ఆరు గంటల్లోపు మిల్లుకు చేరాలని ఆదేశిం చారు.. కోనసీమ రైతులు ఆరుగాలం శ్రమించి పండిం చిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపో కుండా ప్రభుత్వం నిర్దేశిం చిన కనీస మద్దతు ధరలకు విక్రయించు కోవాలన్నారు రైతులకు మిలర్లకు మధ్య వర్తులు ప్రమేయం ఉండరాదన్నారు. రైతు పండించిన ధాన్యం యొక్క తేమశాతం ఇతర నాణ్యత ప్రమాణాలు ఎఫ్ఎక్యూ ప్రమాణాలు విశ్లేషిస్తారన్నారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద వాహనాలు నిరీక్షణకు తావు లేకుండా రెండు షిప్టులలో హమాలీలను నియమించు కోవాలని ట్రక్ సీట్ జనరేట్ అయిన పిదప ఆరు గంటల లోపు మిల్లుకు చేరి అన్లోడ్ అయిన తరువాత ఎకనా లజిమెంట్ ఇవ్వాలని సూచిం చారు. ప్రతి మిల్లు ను రైతు సేవా కేంద్రాలను తరచుగా సందర్శిస్తా మన్నారు. ట్రక్కు మిల్లు చేరిన దగ్గర్నుంచి దిగుమతి చేయడానికి హమాలీలు సిద్ధంగా ఉండాలని ట్రక్కు దిగుబడీ తర్వాత, కొనుగోలు పోర్టల్లో డీఎస్కే ద్వారా ప్రతి ట్రక్కు నోటిఫికేషన్ వెంటనే చేయాల న్నారు రైతులకు మిల్లర్లు ధాన్యం కొనుగోలులో పూర్తిగా సర్వే సహకారా అందించాలన్నారు. జిల్లాలో 2, లక్షల 37 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు లక్ష్యంగా నిర్దేశించామ న్నారు. నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లులకు ధాన్యం సేకరణలో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పారదర్శకత కోసమే రాండమైజేషన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసిందన్నారు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి రైతు సేవ కేంద్రాల వద్ద గల ధాన్యం కొను గోలు సిబ్బంది నాణ్యతా ప్రమాణ పరీక్షలను అన గా వ్యర్థ పదార్థాలు, రంగు మారిన, తేమ పరీక్ష నిర్వహించి నాణ్యతా ప్రమా ణాలకు లోబడి ఉన్న దాన్యాన్ని కొనుగోలు చేస్తారన్నారు ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని ఎగుమతి చేసిన దగ్గర నుండి రైస్‌మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేయబడుతుందని కనుక వాహన యజమానులు తమ వాహనాలకు జిపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్యం రవాణా చేయాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతు లకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయబ డునన్నారు రైతు సేవా కేంద్రం ద్వారా కాకుండా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మదలచిన రైతులు సదరు వివరములను రైతు సేవ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయాల న్నారు. ధాన్యం కొనుగోలులో ఏ దశ లోనైనా రైతు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. ధాన్యం విక్ర యంలో రైతులకు, మిల్లర్లకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయుటకు జిల్లా కేంద్ర కార్యాలయ కమాండ్ కంట్రోల్ రూమ్లు టోల్ ఫ్రీ నెంబర్ 1967ను లేదా 9441692275, 8309432487లలో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌరస రఫరాల అధికారి ఉదయ భాస్కర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మరొక రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు చౌదరి, ప్రతినిధులు నారాయణరెడ్డి మిల్లర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

నూతన పింఛను మార్గదర్శకాలపై అవగాహన

ప్రజాశక్తి - అల్లవరం

ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలపై పింఛను దారులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎంపిడిఒ బి.కష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ బి.కష్ణ మోహన్ మాట్లాడుతూ నూతనంగా సామాజిక పింఛన్లు డిసెంబర్ 1 నుంచి ఆ నెలలో తీసుకోక పోయినా మరుసటి నెలలో లేదా ఆ తర్వాతి నెలలో పాత బకాయితో సహా లబ్ధిదారులకు చెల్లిస్తారని అన్నారు. పింఛను దారులకు ప్రయోజనం కలిగించే దిశలో ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాల పై పింఛను దారులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా హౌస్ హోల్డ్ ఇమేజ్ క్యాప్చర్ సర్వే, ఎన్‌పి సిఐ లింకింగ్ , శానిటేషన్, తాగునీరు, గ్రామాల్లో కుక్కల బెడద నివారణ వంటి అంశాల్లో దష్టి పెట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎఒ బి.లక్ష్మణ రావు, సిబ్బంది రమణమ్మ, సుబ్బలక్ష్మి కార్యదర్శులు రాజ్ మోహన్, దుర్గా శ్రీను, సాయి బాబు, కనకమ్మ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు


అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ ఎం.అశోక్

సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామాల్లో సైబర్ క్రైమ్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మహిళా పోలీసులకు ఎస్ఐ ఎం.అశోక్ ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులకు ఆయన శుక్రవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన సదస్సులు డిసెంబర్ వరకు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎస్పి ఆదేశాలతో ప్రతి గ్రామంలో స్కూల్స్, కాలేజీలలో యువతకు సైబర్ క్రైమ్ లపై వివరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్లో కూడా అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి సైబర్ ఆక తాయిలు కోసం కొన్ని జాగ్రత్తలను మహిళా పోలీసులు పిల్లలకు వివరిం చాలన్నారు. ఈ విషయంలో అజాగ్రత్త వహించవద్దని ఎస్ఐ అశోక్ హెచ్చరించారు. ప్రతి గ్రామ మహిళా పోలీసు ఇటువంటి విషయాలలో ముందస్తు జాగ్రత్తలు పిల్లల విషయంలో తీసుకోవాలన్నారు. సైబర్ పై సమాచారం అందిన వెంటనే అందుబాటులో ఉండి మాకు తెలియజేయాలన్నారు. మీరు అందించిన సమాచారాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసే విధంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు శుక్రవారం పట్టణ టిడిపి అధ్యక్షుడు దొమ్మేటి రమణ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి వార్డు లోనూ కనీసం 300 పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి నాగరాజు, పట్టణ టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపి, నడింపల్లి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధన ఉల్లంఘించిన సిఐపై ఫిర్యాదు


ఎన్నికల పరిశీలకుడు హర్షవర్ధన్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం సిఐ కడియాల అశోక్ కుమార్ ఎంఎల్‌సి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని తాళ్ల పొలం సర్పంచ్ కట్ట గోవిందు ఎన్నికల అబ్జర్వర్ కె.హర్షవర్ధన్ కు ఫిర్యాదు చేశారు. ద్రాక్షరామ విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్‌కు సిఐపై ఫిర్యాదు చేశారు. గురువారం రామచంద్రపురం పట్టణం లో జరిగిన కార్తీక వన సమారాధనలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాంలో సిఐ పాల్గొన్నారని, అదే విధంగా సభలో తాను కులం వల్ల మంత్రి ఇక్కడకు తీసుకువచ్చారని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారన్నారు. తమ కులానిదే ఎప్పటికైనా పైచేయని కులాన్ని రెచ్చగొట్టడంపైనా ఫిర్యాదులో వివరించారు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి ఎలక్షన్ అబ్జర్వర్, ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె.హర్షవర్ధన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన సిఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులు విజ్ఞప్తి చేశారు.

భీమేశ్వరుని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి ఎలక్షన్ అబ్జర్వర్, కె. హర్షవర్ధన్ ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి హర్షవర్ధన్‌కు పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. భీమేశ్వరస్వామికి, మాణిక్యాంబ అమ్మవారికి ఆయన పూజ లు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను హర్షవర్ధన్‌కు అందజేశారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని అంతర్వేది దేవస్థానం భూముల్లో కొన్ని సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకుని ఉంటున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులు, వామపక్షాలు, కార్మిక సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ మేరకు వారు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్న బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


బొంతు పెదబాబు ప్రమాణ స్వీకారానికి ర్యాలీగా వెలుతున్న కూటమి శ్రేణులు

విజయవాడకు తరలిన కూటమి శ్రేణులు

ప్రజాశక్తి - అంబాజీపేట

విజయవాడలో జరిగే రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు ప్రమాణ స్వీకారానికి కూటమి నాయకులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ముందుగా అంబాజీపేట మాజీ జెడ్‌పిటిసి, టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, జనసేన సీనియర్ నాయకులు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావులను శుక్రవారం కూటమి నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయవాడలో జరిగే రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు ప్రమాణ స్వీకారానికి కూటమి నాయకులు ర్యాలీగా వెళ్లారు. నియోజకవర్గ కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు సమక్షంలో ఎపి బిసి సంక్షేమ శాఖ భవనం విజయవాడ నందు పెదబాబు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు ర్యాలీని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిరిగినిడి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి డొక్కా నాథబాబు, గణపతి వీర రాఘవులు, అరిగెల బాలారామమూర్తి, నేదునూరి వీర్రాజు, సంసాని పెద్దిరాజు, పెదపూడి శ్రీనివాసరావు, చిన్నం విజయరావు, దువ్వూరి సురేష్, గూడాల ఫణి,గుమ్మడి వేంకటేశ్వరావు, మట్టపర్తి రామకృష్ణ, మోర్త వెంకటేశ్వరావు తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లారు.

శాశ్వత హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతులకు ప్రభుత్వం శాశ్వత హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సఖినేటిపల్లి సమతా కళ్యాణ మండపంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చెల్లిబోయిన కేశవ శెట్టి అధ్యక్షతన కౌలు రైతుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు చట్టం ప్రకారం కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు, అన్ని సౌకర్యాలు అందించాలన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - మలికిపురం

ప్రతి మహిళా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మలికిపురం ఎస్ఐ సురేశ్ పేర్కొన్నారు. మలికిపురం ఎఎఫ్‌డిటి జూనియర్ కళాశాల్లో మహిళా సంరక్షణ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో సోషల్ మీడియావలన జరుగుతున్న పలు అనర్థాల కోసం వివరించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపిని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి -మలికిపురం

గ్రామ వైసిపి అధ్యక్షులు ఐక్యతతో పార్టీని మరింత బలోపేతం చేయాలని మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మండలంలోని గ్రామ వైసిపి అధ్యక్షులతో ఆయన శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భాగంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు.

కార్టూ'నిజం'



శిథిలావస్థలో 'పైండా' అన్నదాన సత్రం

- 200 ఏళ్లుగా సేవలు
- యాత్రికులకు ఉపయోగపడని వైనం


1826లో నిర్మించిన పైండా వారి అన్న సత్రం ఇదే

ప్రజాశక్తి - రామచంద్రపురం

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి దేశ నలుమూలల నుంచి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే యాత్రికుల కోసం ఉపయోగపడాలనే సదుద్దేశంతో 1826లో పైండా జమీందారులైన పైడా వెంకన్న రామకృష్ణ అన్నదాన సత్రం నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 200 సంవత్సరాలుగా ఈ పైడా అన్న సత్రంలో నిత్యాన్నదానం జరుగుతోంది. దీంతోపాటు దూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఇక్కడ విశ్రాంతి గదులను ఏర్పాటు చేశారు. అప్పట్లో ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో ఏ విధమైన విశ్రాంతి గదులు, హోటల్ వంటి సదుపాయాలు లేకపోవడంతో సుదూర ప్రాంతాల వారు ఎక్కడ గల ఉచిత బస వసతి భోజనం శాలను ఉపయోగించుకునేవారు. 1987లో ఈ సత్రం కొంత ఆధునికరించినప్పటికీ ఇప్పటివరకు దానిని అభివృద్ధికి ఎవరో పట్టించుకోలేదు.

326 ఎకరాల పంట భూములు

పైండా జమీందారులు ఏర్పాటు చేస్తూ ద్రాక్షారామ పైన వారి అన్నదాన సత్రానికి సుమారు 326 ఎకరాలు పంట భూమిని దానంగా ఇచ్చారు. అయితే ఇందులో కొంత భూమిని మధ్యలో అవసరాల కోసం యజమానులే అమ్ముకోగా మిగిలిన 233 ఎకరాలలో పంట సిస్తురూపంలో సత్రం ఆదాయంగా సమకూరుతోంది. దీంతో పాటుగా సత్రంలో ఉండే హాల్లో విశాలంగా చేసుకునేందుకు కొంత సొమ్ము అద్దరూపంలోనూ లభించేది. ప్రస్తుతం ఆదాయం ఉన్నప్పటికీ భవనాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. భవనం పై పెచ్చులన్నీ ఊడిపోవడంతో గదుల్లో ఉండేందుకు యాత్రికులు భయపడుతున్నారు. దీంతో పాటుగా ఇక్కడ ఏర్పాటు చేసిన బాత్రూములు కూడా పూర్తిగా పాడయ్యాయి. మధ్యలో పక్క గదులు అన్ని పెచ్చులూడిపోయి కూలడానికి సిద్ధంగా ఉండడంతో ఇక్కడ బస చేసేందుకు యాత్రికులు ఎవరు సమ్మయించడం లేదు. దీంతో ఒకప్పుడు కళకళలాడుతూ యాత్రికులతో ఉండే పైండా అన్న సత్రం కేవలం మధ్యాహ్నం భోజనానికి మాత్రమే పరిమితమైంది.

నిత్యం రెండు వందల మంది భక్తులకు భోజనాలు

పైండా వారి సత్రంలో ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు సుమారు రెండు వందల మంది వరకు


శిథిలావస్థకు చేరిన అన్నదాన సత్రం

భోజనాలు చేస్తుంటారు. కార్తీక మాసంలో ఈ సంఖ్య మరి అధికంగా ఉంటుంది ప్రతి కార్తిక సోమవారం 500 నుంచి 1000 మంది వరకు భోజనాలకు వస్తుంటారు. ప్రస్తుతం సత్రం శిథిలావస్తు చేరుకోవడంతో కేవలం మధ్యాహ్న భోజనాలకే పరిమితమైంది. సత్రంలో యాత్రికులు ఎవరు బస చేయకపోవడంతో పాటు ఇది ఏ క్షణంలో కూలుతుందో అన్న చందం గా తయారయింది. ఈ సత్రానికి సంబంధించిన యాజమాన్యం పైండా జమిందార్లు కాకినాడలో ఉండటంతో దీని ఆలనా పాలన అంతగా పట్టించుకోకపోవడంతో ఈ భవనం ప్రస్తుతం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంది. 233 ఎకరాల పంట సిస్తురూపంలో వస్తుండడంతో పాటు ఈ సత్రానికి సుమారు రూ .5 కోట్ల వరకు ఫిక్సెడ్ డిపాజిట్లు ఉన్నాయి. యాత్రికుల సౌకర్యార్థం ఆనాడు పైడా జమిందార్లు ఏర్పాటుచేసిన ఈ శిథిల భవనాన్ని పూర్తిగా తొలగించాలని, దీనిని ఆధునికరించి కొత్త భవనాన్ని నిర్మించి యాత్రికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని నిత్యాన్నదానం వసతి సౌకర్యాలు ఆధునిక పద్ధతిలో ఏర్పాటు చేయాలని యాత్రికులు భక్తులు కోరుతున్నారు.


పెచ్చులూడి పైభాగం కోలడానికి సిద్ధంగా ఉన్నా భవనం


నిరుపయోగంగా మారిన బాత్రూమ్‌లు

నేరాలు ఘోరాలు

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కుమార్తె అదృశ్యంపై ఆమె తల్లి చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాల ప్రకారం.మండలంలోని సిహెచ్.గున్నేపల్లి గ్రామానికి చెందిన కటిక రెడ్డి అమ్మాజీ భర్తతో విడిపోయి కొంత కాలంగా పుట్టింటిలోనే ఉంటోంది. ఈ నేపథ్యంలో గురువారం ఇంటి పనుల విషయంలో తల్లి మందలించడంతో అమ్మాజీ ఇంటి నుంచి వెళ్లి పోయింది. ఆమె కోసం చుట్టుపక్కల ఇళ్లలో, బంధువుల ఇళ్లలో గాలించిన ఆచూకీ తెలియకపోవడంతో తల్లి గాలివరవ అనంతలక్ష్మి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్‌ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటే తరచూ భార్యను వేధిస్తున్న భర్త మరియు అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన మోర్ల దీవెనకుమారికి సంవత్సరం క్రితం ముక్కామల గ్రామానికి చెందిన మోర్ల నరేంద్రతో వివాహం అయ్యింది. పెళ్లి సమయంలో రూ.మూడు లక్షలు కట్నం ఇచ్చారు. కొన్ని రోజులు వీరి కాపురం సజావుగా సాగింది. ఇటీవల కాలంలో భర్త నరేంద్ర అత్తమామలు అదనపు కట్నం తేవాలంటూ కుమారిని వేధించడంతో ఆమె పుట్టింటికి వచ్చింది. శుక్రవారం ఆమె స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఆమె ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

మండలం బ్రాహ్మణగూడెం శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై చాగల్లు ఎస్‌ఐ కె.నరేంద్ర తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.20,100, పేకలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

వృద్ధునిపై వ్యక్తి దాడి

ప్రజాశక్తి -కాజులూరు

మండలంలోని గొల్లపాలెంలో శుక్రవారం ఒక వృద్ధునిపై ఒక వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికుల పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం స్థానిక పలావ్ సెంటర్లో పని చేస్తున్న మడికి అప్పారావుపై మద్యం సేవించి వచ్చిన పెదపాటి వెంకటేష్ ఘర్షణ పడ్డాడు. కూరగాయలు తరిగే చాకుతో అప్పారావుపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ అప్పారావును స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


దాడుల్లో పాల్గొన ఎక్సైజ్ సిబ్బంది

సారా బట్టీలపై దాడులు


ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని ఎస్.పైడిపాల, ఎం.చామవరం, శృంగవరం గ్రామాల్లో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి ఆధ్వర్యంలో శుక్రవారం సారాబట్టీలపై దాడులు నిర్వహించారు. ఎస్.పైడిపాలలో 5800 లీటర్ల నాటు సారా తయారీకి అవసరమైన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని, ఎం.చామవరంలో 1200 లీటర్ల బెల్లపు ఊటను 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేశామని తెలిపారు. శృంగవరంలో 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అడ్డున్నబాబు తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా కట్టమూరులో 600 లీటర్లు, మర్లవలో 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా తయారీ, అమ్మకాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్నా 0884-2376227కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐలు ప్రసాదరావు, చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

డీకొన్న బస్సు,కారు ప్రయాణికులు సురక్షితం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట-కాకినాడ రోడ్డు ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆర్టీసి బస్సు, కారు డీకొన్న సంఘటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం కాకినాడ రోడ్డులో ఎదురెదురూ వెళుతున్న బస్సు, కారు ఎదురూ డీకొన్నాయి. బస్సులో ప్రయాణికులు, కారులో ఉన్న వారికి ఎటువంటి గాయాలూ కాలేదు. ఎస్‌ఐ అడపా గరగారావు సిబ్బందితో చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

'నాస్' విజయవంతానికి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ బాషా

ప్రజాశక్తి - అమలాపురం

విద్యా ర్థుల్లో అభ్యసన సామ ర్థ్యాల స్థాయిని తెలుసు కునేందుకు నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్) విజయవంతం చేయాలని డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా పిలుపునిచ్చారు. నాస్ సర్వే నిర్వహించేందుకు నియమించిన విద్యార్థులకు పున్ఠశ్చరణ ఓరియంటేషన్ తరగతులు విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ సలీం భాష ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ సర్వే ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు ఏ మేరకు ఉన్నాయో తెలు సుకునే వీలౌతుందన్నారు ఈ సర్వే ను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సర్వేలు పకడ్బందీగా నిర్వహించేందుకు థర్డ్ పార్టీగా ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను నియమించామన్నారు. డిసిఇబి సెక్రెటరీ బి హను మంత రావు, సమగ్ర శిక్ష ఎఎంఒ పి.రాంబాబు మాట్లాడుతూ నాస్ సర్వేలో భాగంగా జిల్లాలో ఉన్న ఎంపిక చేసిన 104 పాఠశాలల్లోని 3, 6, 9 తరగతుల విద్యార్థులకు డిసెంబర్ 4న పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పబ్లిక్ పరీక్షలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చురుగ్గా చేపడుతున్నట్లు తెలి పారు. అధికారులు విద్యార్థులతో సమన్వయం చేసుకుని నాస్ పరీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ సురేష్ జాన్ బాబులు నాస్ సర్వే ఏ విధంగా చేయాలన్న దానిపై ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు శిక్షణ ఇచ్చారు. కొంకాపల్లి జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్లో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని భారత రాజ్యాంగ విశిష్టత అనే అంశంపై ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు, వ్యాసరచన క్విజ్, వక్తృత్వపు పోటీలు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలకు అనుగుణంగా నిర్వహించి నట్లు ఉప విద్యాశాఖ అధికారి జి.సూర్య ప్రకాశం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జోన ల్ స్థాయి లో పోటీలలో పాల్గొం టారని ఆ యొక్క జోనల్ స్థాయిలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేస్తారని ఉప విద్యాశాఖ అధి కారి తెలిపారు. సమావేశంలో అమలాపురం డివిజన్ పరిధిలోని మండల విద్యా శాఖ అధికారులు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు పలువురు ప్రజాప్రతినిధులను శుక్రవారం కలిసి వినతిపత్రాలు అందజేశారు.

కపిలేశ్వరపురం: 104 సిబ్బందిని ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం కపిలేశ్వరపురం జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర 104 నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన స్వగృహమైన నిడసనమెట్టలో 104 సిబ్బంది కె.సాయి ప్రసాద్ (డిఇఒ), కె.లోవ రాజు(డ్రైవర్)లు, జెడ్‌పిటిసి సభ్యుడు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గతంలో మాదిరిగా పిహెచ్‌సిల ద్వారా 104 సర్వీసులను నిర్వహించాలని, ఇలా చేయటం వల్ల రూ.50 వేలు మాత్రమే ఖర్చవుతుందన్నారు. 2020 లో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు జిఒ నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మూడేళ్ల నుంచి వెయ్యని ఇంక్రిమెంట్స్ ను ఏరియర్స్ రూపంలో చెల్లించాలని, సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి స్లాబ్ సిస్టం అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ, యాజమాన్యం వాటా చెల్లించడంతో పాటు ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ ,ఇన్సూరెన్స్, చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. **మామిడికుదురు:** 104 ఉద్యోగుల సమస్యలు జెడ్‌పి సమావేశం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేయాలంటూ మామిడికుదురు జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబుకు శుక్రవారం యూనియన్ ఉపాధ్యక్షులు ఎం.జగ్జీవన్‌రావు, డిఇఒ అనంతలక్ష్మిలు నిరసన కార్యక్రమంలో భాగముగా ఆయన స్వగృహము లూటుకుర్రులో వినతిపత్రం అందజేశారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

మల్లేపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ఎఎస్.ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను వేసుకోవడం మూలంగా అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ తోట పంట ప్రాముఖ్యత, ప్రత్యేకతల గురించి, కంపెనీ రైతులకు కల్పించే సదుపాయాలు గురించి, పంటను ఆశించే చీడ పీడలు వాటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హార్టికల్చర్ ఆఫీసర్ పి.లావణ్య మాట్లాడుతూ పామాయిల్ తోటల్లో వచ్చే తెల్ల దోమ నివారణ, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సబ్సిడీ తదితర అంశాలను రైతులకు వివరించారు.

గ్రామ సభల్లో 566 ఫిర్యాదులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించిన రీ సర్వే గ్రామసభల్లో ప్రజల నుండి రికార్డుల్లో తప్పులు సరిచేయాలని 566 ఫిర్యాదులు అందాయని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ అత్యధికంగా కాండ్రకోట గ్రామంలో 103 ఫిర్యాదులు అందజేయగా తాటిపర్తి, గుడివాడ గ్రామాల్లో ఒక్కొక్క ఫిర్యాదు మాత్రమే అందజేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఫిర్యాదులన్నీ 15 రోజుల్లోగా పరిశీలించి సరిదిద్దుతారన్నారు. ఈ ఫిర్యాదుల్లో చిన్న చిన్న తేడాలు ఉంటే గ్రామ సర్వేయర్, విఆర్ఒలు సరిదిద్దుతారని, రికార్డులలో మార్పులు, చేర్పులు వంటివి మండల స్థాయిలో సరిదిద్దుతారన్నారు.

విఆర్‌కు రామచంద్రపురం సిఐ అశోక్ కుమార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

శెట్టి బలిజ వనసమారాధనలో రామచంద్రపురం సిఐ అశోక్‌కుమార్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా ఆయనను ఉన్నతాధికారులు విఆర్‌కు పంపినట్లు సమాచారం. శెట్టిబలిజ కుల సంఘం గురువారం ఏర్పాటు చేసిన వన సమారాధన యూనిఫామ్‌తో హాజరైన రామచంద్రపురం సిఐ అశోక్ కుమార్ కులం గురించి బహిరంగంగా 20 నిమిషాలు మాట్లాడటం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై శుక్రవారం ఉదయం నుండి సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేయడంతో ఉన్నతాధికారులు దృష్టికి ఈ విషయం చేరింది. రామచంద్రపురం తమ కుల సంఘం సమావేశంలో పాల్గొన్న ఆయన తాను శెట్టిబలిజ కులానికి చెందిన వాడిని కాబట్టి మంత్రి తనం ఇక్కడికి తీసుకువచ్చారని సభలో వివరించారు. అదే విధంగా ఉపయోగపడే జిల్లాల్లో తమదే పై చేయి అంటూ మాట్లాడారు దీంతోపాటుగా. పలు డిపార్ట్మెంట్లో తమ కులపోళ్లు ఉన్నారని వారినందరిని గుర్తించి ఏకం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనను విఆర్‌ఒ పంపుతున్నట్లు సమాచారం. దీనిపై రామచంద్రపురం డిఎస్‌పి రామకృష్ణను వివరణ కోరగా తమకు అధికారికంగా ఇంకా సమాచారం అందలేదని, ప్రస్తుతం వెలువడుతున్న వార్తలే తాము విన్నామని ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు. ప్రస్తుతం సిఐ రామచంద్రపురం స్టేషన్లో డ్యూటీలో ఉన్నారని విఆర్‌ఒ సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఇంకా వెలువలేదని డిఎస్‌పి వివరించారు.

గుండెపోటుతో జడ్‌పిటిసి మాజీ సభ్యురాలి మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట


మాకే ఎలిజబెత్ (ఫైల్)

పి.గన్నవరం మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు మాకే ఎలిజబెత్ (65) శుక్రవారం గుండుపోటుతో మరణించారు. ఆమె భర్త మాకే దేవి ప్రసాద్ మన దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా, నిజం పత్రిక అధినేతగా పనిచేస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎలిజిబెత్ విద్యావంతురాలు కావడంతో అంబాజీపేట మండల పరిధిలో ప్రయివేటు విద్యాసంస్థ స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి భవితకు బంగారు బాటలు వేశారు. మాచవరం సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి చెందారు. సమాజ శ్రేయస్సు కోసం ఆలోచన చేసే ఎలిజిబెత్ మరణంపై ఒబాజీపేట, పి.గన్నవరం మండల పరిధిలో పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు ఆమె భౌతిక గాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

10న సిపిఎస్ ఉద్యోగుల 'చలో విజయవాడ '

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవమైన డిసెంబరు 10న చేపట్టిన సిపిఎస్ ఉద్యోగుల చలో విజయవాడ సభను విజయవంతం చేయాలని ఎపి సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కెవి.బాషా, డి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఎపి జెఎసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. గత ప్రభుత్వ హయాంలో వారంలో సిపిఎస్. రద్దు హామీ నిలబెట్టుకోలేదని, దీంతో పాటు పిఆర్‌సిలో అన్యాయం, డిఎ విడుదలలో జాప్యం, సరెండర్ లీవ్‌ల ఎన్ క్యాష్ మెంట్ కూడా జరగలేదని రామ్మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంఓల పసుపులేటి శ్రీనివాస్, ప్రదీప్, డాక్టర్. ఎం.రవికుమార్, పి.వెంకట కృష్ణ, మూర్తి బాబు, ఎం.వెంకటేశ్వరరావు, సత్తి రాజు, చింతా నారాయణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి అలీం, జిల్లా అసోసియట్ అధ్యక్షుడు నూకరాజు, వాకాడ వెంకట రమణ, శ్రీరాములు, నరేష్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కాజులూరు

బాలిక, మహిళా చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పల్లిపాలెం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు వరదా రామలక్ష్మి భవాని, భారతీ దేవి అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్‌ఛార్జి హెచ్ఎం శ్రీధర్ అధ్యక్షతన బాలిక, మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మహిళా సంరక్షణ కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థులు బాలిక మహిళల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఈవ్ టీజింగ్ గురించి ఎల్ఇడి స్క్రీన్‌పై వివరించారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు కలిగినా ఉపాధ్యాయులు, లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కామేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తేజస్వినికి పలువురు శుభాకాంక్షలు

కొత్తపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్‌గా పొడవాటి తేజస్విని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, సహచర ఎంఎల్‌ఎలు, నాయకులు తదితరులు తేజస్విని శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


రివ్యూ సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ

అన్ని శాఖల సమన్వయంతో నగరాభివృద్ధి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ అభివృద్ధికి శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ సూచించారు. నగర పంచాయతీ సమావేశపు హాలు నందు శుక్రవారం కమిషనర్ అధ్యక్షతన వివిధ శాఖలతో రివ్యూ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సూచనల మేరకు నగర పంచాయతి పరిధిలోని ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, అడ్వర్టైజ్ మెంట్ పన్నులు, ఆక్రమణల పై పన్నులు, డిఅండ్ఒ ట్రేడ్స్ ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అలాగే శానిటేషన్, తాగునీరు, వీధి దీపాల నిర్వహణకు అత్యదిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు .ఈ సమస్యనైనా నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కరించే విధంగా శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అలాగే ఉద్యోగులు విధి నిర్వహణలో కచ్చితంగా సమయ పాలన పాటించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ రివ్యూ సమావేశంలో ఎఇ పివి సుధాకర్ మేనేజర్ నూకరాజు ఆర్ఐ భాస్కరరావు, జూనియర్ అకౌంట్స్ అధికారి రామకృష్ణ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్, అకౌంటెంట్ సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ రాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.


సర్పంచ్ తోట శ్రీదేవి ఆధ్వర్యంలో మేనేజర్లు కు సన్మానం

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - అల్లవరం

బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని అమలాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, ఎల్‌డిఎం లీడ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేనేజర్ కేశవవర్మ అన్నారు. గోడి గ్రామం లో జనసురక్ష శాచురేషన్ క్యాంప్‌లో భాగంగా సర్పంచ్ తోట శ్రీదేవి అధ్యక్షతన శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో అమలాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, ఎల్‌డిఎం లీడ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేనేజర్ కేశవవర్మ పాల్గొని మాట్లాడారు. జీవిత బీమా, ప్రమాద బీమా పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, బీమా యోజన పథకాలను ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలి సూచించారు. ఈ సంద్భంగా మేనేజర్ రమేష్, ఎల్‌డిఎం లీడ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేనేజర్ కేశవవర్మలను దుశ్శాలువాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో తోట నరసింహారావు, యానిమేటర్ పొలమూరి అనసూయ, చింతా సబినా, సచివాలయం, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష మారేడు దళాలతో పూజ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం


విశేష పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో ఉన్న అగస్తేశ్వర, పాప వినాసేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం లక్ష మారేడు దళాలతో స్వామివారికి పూజలు ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకుని పండితులు వై.కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కాలదారి కృష్ణ భగవాన్, పలువులు వేద పండితులు అర్చకత్వంలో పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి వారికి అభిషేకాలు, విశేషపూజలు, లక్ష మారేడు దళాల పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి, సిబ్బంది, యాత్రికులు. గ్రామస్తులు పాల్గొన్నారు.